RNI NO.TELTEL/2023/87655

# దీక్ష ప్రభ

తెలుగు దినపత్రిక

06-02-2026
శుక్రవారం, హైదరాబాద్

సంపుటి: 03 । సంచిక: 311
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.deekshaprabhadaily.com



మరో ప్రయోగానికి అలియాభట్ సిద్ధం! 4

## 4 వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోవాలి
- డీజీపీ నియామకంపై సుప్రీంకోర్టు ఆదేశాలు



2

## నీకు చేతకాదని ఒప్పుకో.. నేను రంగంలోకి దిగుతా

- కరీంనగర్‌కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ సీఎం అబద్ధాలాడుతున్నారు
- అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు
- సీఎం రేవంత్ పై బండి సంజయ్ ఫైర్:



2

# బీఆర్ఎస్, బీజేపీలది ఫెవిక్విక్ బంధం

### కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని జీతం తీసుకుంటున్నారు

- పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ చేసినది కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు
- పదేళ్లలో తెలంగాణ ప్రజలు కేంద్రానికి వేల కోట్ల పన్నులు చెల్లించారు
- పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వలేదు.. మెట్రో, మూసీ అభివృద్ధికి రూపాయి కూడా ఇవ్వలేదు
- బీజేపీ అగ్రనేతలందరినీ ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా?
- బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే.. వారి బంధం ఫెవిక్విక్, వీణావాణి సంబంధంలాంటిది: సీఎం రేవంత్ రెడ్డి



2

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ విషం చిమ్ముతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమాల గడ్డ కరీంనగర్ నుంచే సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్ లో అధికారాన్ని కోల్పోయినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణ ఇచ్చినా ప్రజలు పదేళ్ల పాటు బీఆర్ఎస్‌కు అధికారం అప్పగించారని, సమర్థవంతమైన పాలన చేయలేని బీఆర్ఎస్‌ను పక్కన పెట్టి 2023లో కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఆ పార్టీ ఓర్వలేక ప్రభుత్వం పై నిందలు మోపుతోందని విమర్శించారు.

### గ్రూప్-1 నియామకాలు

# సక్రమమే

### పరీక్ష పారదర్శకంగానే జరిగింది

సింగిల్ బెంచ్ ఆదేశాలను కొట్టేసిన డివిజన్ బెంచ్

గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట..



**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:**

తెలంగాణలో గ్రూప్ 1 నియామక ప్రక్రియకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతోన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పును ఇవాళ వెలువరించింది. గ్రూప్ 1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ విధించిన స్టేను సీజే ధర్మాసనం కొట్టివేసింది. విచారణ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గ్రూప్ 1 నియామకాలు సక్రమమేనని.. పరీక్ష పారదర్శకంగానే మిగతా2లో...

## టెట్ మినహాయింపు ఇవ్వాలి

- సీనియర్ ఉపాధ్యాయులను పరీక్షల పేరుతో ఆందోళన గురి చేయడం సరికాదు
- కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి
- ఢిల్లీలో కదం తొక్కిన ఉపాధ్యాయులు



2

# నిందితులను కఠినంగా శిక్షించాలి

స్వప్న ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు

పోలీసులు చర్యలు తీసుకుంటే ఇంత దారుణం జరిగేది కాదు

హైదరాబాద్ కు కూతవేటు దూరంలోనే ఇలాంటి సంఘటన జరిగింది

దుండగులకు పోలీసులంటే భయం లేని పరిస్థితి ఏర్పడింది

హత్యకు గురైన లాయర్ స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించిన కవిత



2

# కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు

- నా తోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోంది
- అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది
- దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్‌కు మరింత బలం పెరుగుతుంది
- రాజ్యసభలో ప్రధాని మోడీ



**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోందన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ మిగతా2లో...

# తెలంగాణలో ఎస్ఐఆర్..

- ఏప్రిల్, మే నెలల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది
- రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలి
- కచ్చితత్వం, పారదర్శకత, సమస్యల సకాల పరిష్కారం కోసం స్థానికులనే బీఎల్ఏగా నియమించాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సీఈవో సుదర్శన్‌రెడ్డి సమావేశం



2

## ధనిక తెలంగాణ అప్పుల తెలంగాణగా మారింది

- పదేళ్ల పాటు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు
- బీఆర్ఎస్ పాలనలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో కవితను అడిగితే తెలుస్తుంది
- రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలపై రూ.3600 కోట్ల అప్పు ఉంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

2

### 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

- గ్రామ పంచాయతీలకు రూ.259.36 కోట్లు విడుదల
- ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి
- అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్న సీతక్క




2

# బొగ్గుగనిలో పేలుడు.. 16 మంది కూలీల మృతి

- గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ప్రమాదం
- వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా గుర్తింపు
- ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు

**నేషనల్ బ్యూరో, దీక్షప్రభ:** మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 16 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం..గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. మేఘాలయలో మిగతా2లో...



# నిందితులను కఠినంగా శిక్షించాలి..



**మొయినాబాద్, దీక్షప్రభ:** మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో లాయర్ స్వప్న ఉదంతం బాధ కలిగించిందని, కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. గురువారం హత్యకు గురైన స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యాయవాది అయిన స్వప్న త్వరలోనే పెళ్లి చేసుకుందామని, కానీ ఈ లోపే కుటుంబ సభ్యుల చేతిలోనే హత్యకు గురికావడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. అయితే స్వప్న ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సరే పోలీసులు పట్టించుకోలేదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటే ఇంత దారుణం జరిగేది కాదని అన్నారు. అన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని అన్నారు. హైదరాబాద్ కు కూతవేటు దూరంలోనే ఇలాంటి సంఘటన జరిగిందని, దుండగులకు పోలీసులంటే భయం లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో కూడా మహిళలపై నేరాలు తీవ్రంగా పెరిగిపోయాయని, గన్ తో బెదిరించి డబ్బులు తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టి పోలీసులకు సీరియస్ గా ఆర్డర్స్ ఇవ్వాలని అన్నారు. లాయర్ల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అనే బిల్లుకు గతంలో సవరణలు చేశారు. కానీ రెండేళ్లుగా ఆ బిల్లును పెండింగ్ లో పెట్టారని తెలిపారు.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి**

అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లును పాస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి మూడు నెలలలోపు నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. నలుగురు నిందితుల్లో ఒకరిపై గతంలోనే హత్యాయత్నం కేసు ఉందని, నిందితులకు త్వరితగతిన శిక్షపడకుంటే నేరస్థులకు భయం లేకుండాపోయిందని, స్వప్న కుటుంబ సభ్యుల్లో ఇద్దరు పెద్దవాళ్లు ఉన్నారని, వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని తెలిపారు. హైదరాబాద్ లో గతేడాది జరిగిన అగ్నిప్రమాదాల్లో 22 మంది చనిపోయారు. కానీ ముఖ్యమంత్రి కనీసం ఒక్కరి కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని తెలిపారు. మున్సిపల్, హోం, విద్యాశాఖ ఇలా చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో ఆయన ఏమీ చూసుకోవటం లేదని అందుకే హైదరాబాద్ లో నేరాలు తీవ్రంగా పెరిగిపోతున్నాయని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. విద్యార్థులు పాము కాట్లకు బలవుతున్నారు. ముఖ్యమంత్రి తన శాఖలపై దృష్టి పెట్టి నేరాల అదుపునకు కృషి చేయాలని అన్నారు.

# ధనిక తెలంగాణ అప్పుల తెలంగాణగా మారింది

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** 'సేవ్ తెలంగాణ ఓట్ ఫర్ బీజేపీ' అనే నినాదంతో ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా 'సేవ్ తెలంగాణ' పేరుతో పాటను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధనిక తెలంగాణ అప్పుల తెలంగాణగా మారిందని అన్నారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాటు బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో కవితను అడిగితే తెలుస్తుంది.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అక్రమాల గురించి మంత్రులను అడిగితే తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ రెండే అని విమర్శించారు. ప్రజల ధనాన్ని పాలకులు దోచుకు తింటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలపై రూ.3600 కోట్ల అప్పు ఉందని అన్నారు. దీనికి తోడు తెలంగాణలో ట్యాక్స్ టెర్రరిజం రాజ్యమేలుతోందని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి.. డొక్కు బస్సులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సరిగా మూడేళ్లు కూడా కాలేదు.. అప్పుడే రూ.80 వేల కోట్ల అప్పు చేశారని అన్నారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు అమ్మడం, అప్పులు చేయడం ఈ రెండే కాంగ్రెస్‌కు తెలిసిన విషయాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కలిసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆరోపించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని.. అవినీతి, దోపిడీ ప్రభుత్వమని విమర్శించారు. వీధి దీపాలకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పారు. ఏపీలో అనేక విమానాశ్రయాలు ఉన్నాయి.. తెలంగాణలో ఎందుకు లేవని అడిగారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు దోచుకోవడం మీద తప్ప.. అభివృద్ధి మీద ధ్యాస లేకుంటే అని అన్నారు. అధికారంలోకి ఉన్న కాంగ్రెస్‌కేమో తెలంగాణ బంగారు బాతు అయింది. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇక్కడే నుంచి డబ్బులు పంపించాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీతోనే సాధ్యం. బీజేపీకి ఓటేస్తేనే తెలంగాణ మళ్లీ బంగారు తెలంగాణగా మారుతుంది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు.

**భారత్ పరపతి పెరుగుతోంది..**

"దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. ఈయూ కూటమితో అనేక ఒప్పందాలు చేసుకున్నాం. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్‌కు మరింత బలం పెరుగుతుంది. మన యువతకు ఎక్కువ లబ్ధి జరగనుంది.

**ప్రపంచ దేశాలు స్వాగతం పలుకుతున్నాయి..**

తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి.

**ఎన్నో సంస్కరణలు తెచ్చాం..**

బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ప్లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది.

**చొరబాటుదారులను రక్షిస్తున్నారు..**

అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారు" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# టెట్ మినహాయింపు ఇవ్వాలి

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో ఉపాధ్యాయ లోకం కదం తొక్కింది. ఆల్ ఇండియా జాక్టో పిలుపు మేరకు గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మంది ఉపాధ్యాయులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ఎంపీలు, రాజకీయ నాయకులు హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. విద్యా హక్కు చట్టం 2010 లోని సెక్షన్ 23 ను సవరించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు పరీక్ష నుండి శాశ్వత మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అందరూ కూడా తప్పనిసరిగా టెట్ రాయాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఈ ధర్నాకు ఆల్ ఇండియా జాక్‌తో స్టీరింగ్ కమిటీ సభ్యులు సీఎన్ భార్తి, చావరవి కత్తి నరసింహారెడ్డి, సదానంద గౌడ్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ ధర్నాకి వేలాది మంది ఉపాధ్యాయులు తరలివచ్చి, నినాదాలతో హోరెత్తించారు. ఈ ధర్నా శిబిరానికి కేరళ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిటిష్, శివ దాసన్, తమిళనాడు నుంచి సెల్వరాజ్, కర్ణాటక నుండి కుమార్‌నాయక్, బీహార్ నుండి రాజారామ్ సింగ్, సిపిఐ నాయకులు నారాయణ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి. వెంకట్, ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు అమియ కుమార్, వివిధ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు తదితరులు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులను పరీక్షల పేరుతో ఆందోళన గురి చేయడం సరికాదని సుప్రీంకోర్టు తీర్పు అమలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని చట్టాన్ని సవరించాలని అందుకోసం పార్లమెంటులో ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకులు కె. నారాయణ, తెలుగు రాష్ట్రాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు గోపి మూర్తి (ఆంధ్రప్రదేశ్), శ్రీపాల్ రెడ్డి (తెలంగాణ), స్టీరింగ్ కమిటీ సభ్యులు చావా రవి, సదానందం గౌడ్, పి. దామోదర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని నేతలు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, ఈ ఐక్య పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లలో ప్రధానంగా పాత పెన్షన్ పునరుద్దరణ, ఎన్ఈపీ 2020 ఉపసంహరణ, పాఠశాలల విలీనం ఆపడం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించడం, ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించడం, రెగ్యులరైజేషన్ తదితర అంశాలను లేవనెత్తారు. ఏఐఎస్టీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల గౌరవాన్ని అన్యాయంగా తగ్గించే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం టెట్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చిందని విమర్శించారు. టెట్ అర్హత దేశంలో సుమారు 25 లక్షల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** గ్రామాల అభివృద్ధికి కీలకమైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్లను విడుదల చేసింది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల గత రెండేళ్లుగా నిలిచిపోయాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం, దానిపై వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ప్రధాన కారణంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాతే పెండింగ్ నిధులు విడుదల చేస్తామని ప్రకటించింది. ఎన్నికలు లేని పరిస్థితిలో నిధుల విడుదల సాధ్యం కాదన్న కేంద్ర వైఖరి కారణంగా గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే కేంద్ర మంత్రులతో రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మంత్రి సీతక్క పలు దఫాలు విజ్ఞప్తులు చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు ఇతర కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర



పరిస్థితిని వివరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ, ఎన్నికలు పూర్తి కాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు. ఎన్నికల అనంతరం నిధుల విడుదలకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపారు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధులు శాశ్వతంగా రద్దు అయ్యే ప్రమాదం ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేశారు. సంబంధిత శాఖ అధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి నిధులు తీసుకువచ్చే దిశలో దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. కేంద్ర శాఖలతో నిరంతర సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు కూడా నిరంతరంగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలతో నిధుల విడుదలకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది. 5వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం రాష్ట్రానికి మొత్తం సుమారు రూ. 3 వేల కోట్ల వరకు రావాల్సి ఉంది. అందులో తొలి విడతగా రూ.259.36 కోట్లను విడుదల చేయడం పట్ల గ్రామ పంచాయతీల్లో ఆశలు చిగురించాయి. మిగిలిన నిధులను కూడా దశలవారీగా విడుదల చేయాల్సి ఉంది. గ్రామ పంచాయతీలకు ఎంతో కీలకమైన నిధులు విడుదల కావడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్..

**హైదరాబాద్, దీక్షప్రభ:** తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఏప్రిల్, మే నెలల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఈవో వెల్లడించారు. సన్నాహక చర్యల్లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సీఈవో సుదర్శన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ కోసం రాజకీయ పార్టీల బీఎల్ఏలు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో కచ్చితత్వం, పారదర్శకత, సమస్యల సకాల పరిష్కారం కోసం స్థానికులనే బీఎల్ఏగా నియమించాలని సూచించారు. ప్రస్తుతం 2025 జాబితాలోని ఓటర్లను 2002 ఎస్ఐఆర్‌లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్ టాప్ మ్యాపింగ్‌తో పాటు.. క్షేత్రస్థాయి మ్యాపింగ్ కొనసాగుతోందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధ్రువీకరించేందుకు బీఎల్ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నట్లు సీఈవో వివరించారు. ఎస్ఐఆర్ సమయంలో ప్రతీ పోలింగ్ ప్రాంతాన్ని బీఎల్ఓలు మూడు, నాలుగు సార్లు సందర్శిస్తారని తెలిపారు. మొదట వెళ్లినప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారు. అందుబాటులో లేని కుటుంబాలను ధ్రువీకరించేందుకు మరోసారి వెళ్తారన్నారు. సన్నాహక దశలో మ్యాపింగ్ కాకపోయిన ఓటర్లు కూడా ఎస్ఐఆర్ సమయంలో తమ వివరాలు సమర్పించుకునే అవకాశం ఉంటుందని సీఈఓ స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీలు భాగస్వామ్యమైతే ఫిర్యాదులను తగ్గించి.. అర్హులైన ఓటర్లు జాబితా నుంచి మిస్ కాకుండా ఉంటారని పేర్కొన్నారు.

# గ్రూప్1 నియామకాలు సక్రమమే

**(మొదటి పేజీ తరువాయి)**

జరిగిందని తేల్చి చెప్పింది. పరీక్షలో అవకతవకలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అయితే, కాగా, గ్రూప్1 పరీక్షల నిర్వహణ, కరెక్షన్, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం గ్రూప్1 ఫలితాలను రద్దు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా, జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ అప్పట్లో నియామకాలపై స్టే విధించింది. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ క్రమంలోనే ప్రధాన న్యాయమూర్తి (CJ) ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసింది. అయితే, ఈ నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని ధర్మాసనం అప్పుడే స్పష్టం చేసింది. అయితే, ఇవాళ వెలువడిన తుది తీర్పుతో 562 మంది గ్రూప్1 అభ్యర్థులు త్వరలోనే పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# బొగ్గుగనిలో పేలుడు.. 16 మంది కూలీల మృతి

**(మొదటి పేజీ తరువాయి)**

ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలడు. కాగా.. ఎన్‌జీటీ నిషేధాన్ని నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

# నీకు చేతకాదని ఒప్పుకో.. నేను రంగంలోకి దిగుతా

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు' అని పదే పదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. 'రేవంత్ రెడ్డిగారు.. మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి.. కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే.. ఆ ట్రాప్‌లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్‌ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా.. ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు.



# 4 వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలి

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డినియామకంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 4 వారాల్లో డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించింది. గతేడాది తెలంగాణ డీజీపీగా బి.శివధర్ రెడ్డి నియామకం విషయంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై గురువారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. 4 వారాల్లో పూర్తి స్థాయి డీజీపీ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని యూపీఎస్సీకి, తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశించింది. ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానిస్తూ ఈ విషయాన్ని సింగిల్ జడ్జి బెంచ్ ముందు ఎందుకు లిస్ట్ చేశారు? ఆయన ఆదేశంలో తప్పేమీ లేదు. కానీ సాధారణంగా ఇలాంటి అంశాలను సీనియర్ జడ్జి విచారించాలని మేము ఆశిస్తామని అన్నారు. ఇంతకీ ఏం జరిగింది?: శివధర్ రెడ్డికి డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబరు 26న జీవో జారీ చేసింది. అయితే ఈ నియామకం చెల్లదని, సదరు జీవోను కొట్టేయాలంటూ హైదరాబాద్‌కు చెందిన టీ ధన గోపాలరావు అక్టోబరు 10న తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'ప్రకాశ్‌సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో డీజీపీల నియామకంపై సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని.. దాని ప్రకారం డీజీపీని తాత్కాలిక పద్ధతిలో నియమించడానికి వీల్లేదని పిటిషనర్ పేర్కొన్నారు. విచారణ జరిపిన హైకోర్టు డీజీపీగా శివధర్ రెడ్డి నియామకానికి సంబంధించిన జీవో కొట్టివేతకు నిరాకరించింది. కానీ, డీజీపీ ఎంపిక ప్రక్రియను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్ విషం చిమ్ముతోంది

**తెలంగాణ బ్యూరో, దీక్షప్రభ:** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ విషం చిమ్ముతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమాల గడ్డ కరీంనగర్ నుంచే సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్ లో అధికారాన్ని కోల్పోయినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణ ఇచ్చినా ప్రజలు పదేళ్ల పాటు బీఆర్ఎస్‌కు అధికారం అప్పగించారని, సమర్థవంతమైన పాలన చేయలేని బీఆర్ఎస్‌ను పక్కన పెట్టి 2023లో కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఆ పార్టీ ఓర్వలేక ప్రభుత్వం పై నిందలు మోపుతోందని విమర్శించారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ఇంట్లో కూర్చుని జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు కాంగ్రెస్‌పై అర్థంలేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఏడాదికి రెండు లక్షల ఇళ్ల చొప్పున ఇచ్చి ఉంటే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు పేదలకు అందేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరు చేపట్టిందని, ఏప్రిల్‌లో రెండో విడత ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ చేసినది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాళేశ్వరం పేరుతో నిధుల దుర్వినియోగం జరిగిందని, ఆ ప్రాజెక్టు కూలేశ్వరంగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోడీ, అమిత్ షా అప్పుడే చెప్పారన్నారు. నిందితుల పై సీబీఐ విచారణ జరపాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా కేంద్రం ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని, వారి బంధం ఫెవిక్విక్, వీణావాణి సంబంధంలాంటిదని ఎద్దేవా చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి సీట్లు దానం చేసినట్టు ప్రజలంతా చూశారన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలు కేంద్రానికి వేల కోట్ల పన్నులు చెల్లించినా పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వలేదని, మెట్రో, మూసీ అభివృద్ధికి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి ఆలయ దర్శనాలకు చేయూత అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన నాణ్యతలేని చీరలతో పోలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలు అందించిందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, కరీంనగర్ నగరపాలకలో, చొప్పదండి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యావంతుడని నియోజకవర్గం అభివృద్ధి సత్యంతో సాధ్యమవుతుందని అందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు ఉంటాయని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వశక్తి సంఘాల మహిళలకు ఒక వంద పది కోట్ల పదిలక్షల పన్నెండు వేల రూపాయల చెక్కును అందించారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రూ.45.15 కోట్లతో రామడుగులో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ సహా పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అడగగానే సీఎం గంగాధరలో డిగ్రీ కాలేజీ మంజూరు ఇచ్చారని చొప్పదండి నియోజకవర్గంలో రైతులకు, ప్రజలకు సాగునీరు తాగునీరు అందించేందుకు వరద కాలువకు ఓటిల ద్వారా చెరువులు నింపేందుకు కృషి చేయాలని గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లి, మల్లన్నపల్లి రైతులు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని కోరారు. కరీంనగర్ ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల శక్తి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో 13 కి 8 మంది కాంగ్రెస్ శాసన సభ్యులను గెలిపించారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా ,వైద్యం ,ఇరిగేషన్ అన్ని రంగాల్లో జిల్లాను అనుభవజ్ఞులైన ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో జిల్లాను అగ్రగామిగా ఉంచే ప్రయత్నం లో అభివృద్ధి కార్యక్రమంలో శాసన సభ్యులు, మంత్రులం కలిసి వెళ్తున్నామని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆశీర్వదించి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో ప్రతి మున్సిపాలిటీలలో 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోండి

- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి స్థానిక ప్రజలకు ఎంతో అవసరమైన అభివృద్ధి పనులపై నిరంతరం చొరవ చూపుతూ ఇటీవల జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలోనే గురువారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి, అదే అంశాలపై మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంఎంటీఎస్ హాల్ట్ నుండి మ్యాక్ సొసైటీ మీదుగా విద్యుత్‌నగర్ బస్ స్టాప్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ మార్గం ద్వారా నిత్యం వందలాది మంది ప్రయాణికులు,కార్మికులు, స్థానిక నివాసితులు ప్రయాణిస్తున్నందున రోడ్డు నిర్మాణం అత్యవసరమని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.అదేవిధంగా, ప్రస్తుతం అమీన్‌పూర్‌లో ఉన్న జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురానికి మార్పు చేయడం లేదా పేరు మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం ప్రాంతం కేంద్రంగా ఉండటంతో పాటు జనసాంద్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలకు జీహెచ్ఎంసీ సేవలు మరింత సులభంగా అందుతాయని వివరించారు.ఈ అంశాలపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సానుకూలంగా స్పందిస్తూ,సంబంధిత అధికారులతో సమీక్ష చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

## కుంట కట్టను పరిశీలించిన తాహసిల్దార్, డిఈ

**నర్సింహులపేట,దీక్ష ప్రభ**: మండలంలోని వంతడుపుల రెవెన్యూ శివారులోని రాగన్న కుంట కట్టను ధ్వంసం చేయడంతో రైతుల ఫిర్యాదు మేరకు తాహసిల్దార్ రమేష్ బాబు, ఇరిగేషన్ డి ఈ రాజ్ కుమార్ పరిశీలించారు. గురువారం కుంట కట్టను పరిశీలించి సోమవారం లోపు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మరమ్మతులు చేయని పక్షంలో కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. గ్రామాలలో చెరువులు, కుంట కట్టలను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవిబాబు,ఇరిగేషన్ ఏఈ గిరిధర్,ఆర్ఐ అఖిల్,సర్వేయర్ శ్రీ నిత్య,జిపిఓ రాధిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చీడపీడల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి




నర్సింహులపేట,దీక్ష ప్రభ: పంటలు చీడపీడల బారిన పడే ప్రమాదం ఉన్నందున రైతులు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పంటలను కాపాడుకోవాలని ఏవో వినయ్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని వరి, బొబ్బెర పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పంటలపై చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యలను వివరించారు. నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసి పెట్టుబడులు తగ్గించుకొని దిగుబడులు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, రైతులు బక్కి రెడ్డి, నాగరాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమకు జీవనాధారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- పోతిరెడ్డిపాడు ఎడ్ రెగ్యులేటర్ పనులుపూర్తైతేనే రాయలసీమకు శాశ్వత నీటి భద్రత





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాయలసీమకు జీవనాధారం పోతిరెడ్డిపాడు రాయలసీమ దశాబ్దాలుగా నీటి కష్టాలతో అల్లాడుతున్న ప్రాంతమని, కృష్ణ జలాలపై న్యాయమైన హక్కులు ఉన్నప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకున్న చీకటి ఒప్పందాల కారణంగా ఆ నీరు రాయలసీమకు చేరడం లేదనిఆవేదన వ్యక్తం చేసిన రాష్ట్ర వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, గురువారం నందికొట్కూరు నియోజకవర్గ జూపాడుబంగ్లా మండల పరిధిలోని పోతిరెడ్డిపాడు ఎడ్ రెగ్యులేటర్ వద్ద పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షుంత న నిర్వహించారు.ఈ కార్యక్రమాం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.రాయలసీమ హక్కుగా రావాల్సిన కృష్ణ నదీ జలాల వాటాను కాపాడే ఇన్సూరెన్స్‌లాంటి కీలక నిర్మాణమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోతిరెడ్డిపాడు రెడ్ రెగ్యులేటర్ వద్ద రాయలసీమ జిల్లాల వైసిపి ముఖ్య నాయకుల తో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వైసిపి ముఖ్య నాయకులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు ఇన్చార్జి ధారా సుధీర్ లు మాట్లాడుతూ..పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో పాటు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తయ్యే వరకు రాయలసీమకు శాశ్వత నీటి భద్రత ఉండదని,అందుకే ఈ రెండు ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేయడం అత్యవసరమని అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారానే రాయలసీమకు న్యాయమైన నీటి వాటా సాధ్యమవుతుందని,ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప, అనంతపురం,చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదని,రాయలసీమ అభివృద్ధి చెందితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని,వ్యవసాయం నిలబడితే గ్రామీణ జీవనం పుంజుకుంటుందని స్పష్టం చేశారు.ఈ దిశగా నిజాయితీగా పనిచేసిన నాయకుడు దివంగత మహానేత, అపర భగీరథుడు డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయనే రాయలసీమకు సాగునీటి ఆశ చూపించారని గుర్తు చేశారు.ఆ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువెళ్లిన నాయకుడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాలంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు నిజమైన వేగం వచ్చిందని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాయలసీమకు నీటి భద్రత,రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంద ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల వైసీపీ ఇన్చార్జీలు,కన్వీనర్లు, వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు,రైతులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గతంలోనే అక్కడ కురుమ సంఘం భవనం

- తర్వాతనే హనుమాన్ దేవాలయం నిర్మాణం
- లేనిపోని ఆరోపణలు చేసే సహించేది లేదు
- విలేకరుల సమావేశంలో కురుమ సంఘం నాయకులు కరికె సత్యనారాయణ,ఊరెళ్ళ యాదగిరి



**రామచంద్రాపురం,దీక్ష ప్రభ:** కురుమ సంఘం భవనం ఏర్పాటు చేసిన తర్వాతనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని, చాలా రోజుల నుండి అక్కడ కురుమ సంఘ భవనం ఉందని,అన్ని కుల సంఘాల భవనాలు ఉన్నట్టే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకున్నామని రామచంద్రాపురం కురుమ సంఘం నాయకులు కరికె సత్యనారాయణ, ఊరెళ్ళ యాదగిరిలు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ లో ఆలయ భూమిలో కురుమ సంఘం భవనాన్ని నిర్మిస్తున్నారంటూ ఓ వర్గం వారు చేసిన ఆరోపణలను ఖండిస్తూ గురువారం విలేకరుల సమావేశంలో రామచంద్రాపురం కురుమ సంఘం సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ.. 197374 సంవత్సరంలో బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్ వారికి మందుమూల గ్రామం భూములు విలీనమవడంతో రామచంద్రాపురం గ్రామంలో ప్లాట్లను కేటాయించిందన్నారు.రామచంద్రాపురంలో ప్రస్తుతం 400 కురుమ సంఘం కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. 130 గజాల స్థలంలో అప్పట్లోనే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసి సమావేశాలు జరిగేవనీ తెలిపారు. దీని పక్కనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. 130 గజాల స్థలంలో ఉన్న పాత భవనాన్ని తొలగించి నూతన కురుమ సంఘం భవనాన్ని నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందరికి ఉపయోగపడేలా సామూహిక భవనం ఏర్పాటు చేద్దామంటే ఓ వర్గం వారు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఇష్టం వచ్చినట్లు తమపై ఆరోపణలు చేస్తున్న వారు ప్రభుత్వ పార్కు స్థలాలను కబ్జా చేసి రెండు భవనాలను నిర్మించడం ఎంత వరకు సమంజసమన్నారు.ఆస్పత్రి పక్కనే రోగులకు ఇబ్బందిగా ఉన్న కల్లు కంపౌండ్ ను సైతం తొలగించాలని డిమాండ్ చేశారు.అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కురుమ సంఘం సభ్యులు గోవింద్, ఐలేష్,తొంట కృష్ణకాంత్, తొంట నరసింహ,ఆలూరి గోపాలకృష్ణ, ఎలవర్తి మల్లేష్,ఊరెళ్ళ రాజు,కరికె నరసింహ, పొద్దుటూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని పడమటిగూడెం జిపిలోని ఎస్సీ కాలనీలో గురువారం సీసీ రోడ్ పనులను సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు రావడంతో సీసీ రోడ్ పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు లేని చోట సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి,వార్డు సభ్యులు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత పశువైద్య శిబిరాలతో పాడి రైతులకు ఎంతో మేలు

- లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్షులు తేల్ల రవికుమార్
- హంగర్గా ఫారం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు

**పోతంగల్,దీక్ష ప్రభ:** ఉచిత పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో మేలు చేస్తాయని లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కోటగిరి అధ్యక్షులు తేల్ల రవికుమార్ పేర్కొన్నారు. పోతంగల్ మండలం హంగర్గా ఫారం గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం,పశువైద్య పశుసంవర్ధక శాఖ నిజామాబాద్, లయన్స ్ఇంటర్నేషనల్ నిజామాబాద్ జిల్లా 320D వారి సహకారంతో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పతకములో భాగంగా గురువారం

ప్రత్యేక పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హంగర్గా ఫారం గ్రామంలోని పశువులకు డివార్మింగ్ ,స్కిన్ ప్రాబ్లమ్స్,గర్భాకోశ వ్యాధులు, తిమ్మిర్లు ,పొదుగు వాపులు వంటి సమస్యలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్షులు తేల్ల రవికుమార్ మాట్లాడుతూ..ఈ పశు వైద్య శిబిరంలో 177 పశువులకు అనారోగ్య సమస్యలను,4 పశువులకు చర్మ వ్యాధి పరీక్షలు ,17 పశువులకు పేడ పరీక్షలు చేశారని తెలిపారు.గర్భకోశ నిపుణుల సమక్షంలో 30 తొలి దశ గర్భ చూడి నిర్ధారణ,9 జీవాలకు శస్త్ర చికిత్స నిర్వహించారన్నారు.106

ఆవులు,గేదెలకు,ఆవు దూడలకు, గేదె దూడలకు, గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు.పశుపోషకులకు పశు పోషణ, శుభ్రత పశువుల నుండి మనుషులకు మనుషుల నుండి పశువులకు సంక్రమించే వ్యాధుల గురించి పశుగ్రాసాల గురించి పాఠశాల,కళాశాల విద్యార్థులకు,పశుపోషకులకు డాక్టర్లు అవగాహన కల్పించారని చెప్పారు. అవసరం ఉన్న రైతులకు మినరల ్మిక్చర్, కాల్షియం మందులను ఉచితంగా ఇచ్చినట్లు తెలిపారు. ఇలాంటి ఉచిత పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో మేలు చేస్తాయని ఈ వైద్య శిబిరాల వల్ల గ్రామాల్లోని రైతులకు ఇంటి వద్దకే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఏటా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరాలలో భాగంగా ఈసారి కూడా ఇంత పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాలకు సహకరించిన మండల ప్రజలకు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లకు, జూనియర్ డాక్టర్లకు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం కోరుట్ల ఫ్యాకల్టీస ్డాక్టర్. నాగరాజు,డాక్టర్.గోపాలకృష్ణ,




డాక్టర్.అరుణ, డాక్టర్.ఫణీంద్ర, డాక్టర్.జయశ్రీ ,డాక్టర్.రవి కుమార్ , జూనియర్ వెటర్నరీ డాక్టర్స్, మండల పశువైద్యాధికారి డాక్టర్.సురేష్ , డాక్టర్.హనుమంత్ రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ అధ్యక్షులు తేల్ల రవికుమార్,సభ్యులు హనుమంతరావు, కప్ప సంతోష్, శ్రీకాంత్,గోపాల మిత్రలు రియాజ్ అహ్మద్, నగేష్, సాయిలు, రాము,సర్పంచ్ రజియా బేగం, ఉపసర్పంచ్ పాషా,మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్,నాయకులు దిలీప్ కుమార్, ఫిరోజ్,యార్లగడ్డ సాయిబాబా, సూరా రెడ్డి,పాల కేంద్రం చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి



**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** నందికొట్కూరు పట్టణంలోని నిరక్షరాస్యులను గుర్తించాలి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు.నందికొట్కూరు పట్టణంలోని హాజినగర్ ఉర్దూ స్కూల్ నందు గురువారం జరిగిన "ఉల్లాస్ - అక్షర ఆంధ్ర" కార్యక్రమం భాగంగా సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసన,అవగాహన కల్పించేందుకు వలంటీర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ..పట్టణంలోని నిరక్షరాస్యులను గుర్తించి ప్రతి రోజు సాయంత్రం ఒక గంటపాటు వారికి చదువు చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రామి రెడ్డి,సీఎంఎం ప్రమీలమ్మ,సిఓ అర్చన,జయంతి, సచివాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఉమ్మడి గ్రామ సర్పంచ్ల సన్మానం



**నర్సింహులపేట,దీక్ష ప్రభ:** మండలంలోని ఉమ్మడి జయపురం గ్రామ సర్పంచులుగా ఇటీవల గెలుపొంది, బాధ్యతలు చెపట్టారు.ఈ నేపథ్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పెనుగొండ రాధికను జయపురం సర్పంచ్ నేలకుర్తి రేణుక అశోక్ రెడ్డి,బక్క తండ సర్పంచ్ గుగులోతు నరేష్,బాస్ తండ సర్పంచ్ గుగులోతు క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా గ్రామల అభివృద్ధికి పాటుపడాలని ఆమె సూచించారు.



## మరో ప్రయోగానికి అలియాభట్ సిద్ధం!

**కాకతీయ, సినిమా డెస్క్ :** బాలివుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్ మరోమారు బోల్డ్ పాత్రను ఎంచుకున్నారు. దర్శకుడు అభిషేక్ పాఠక్ అలియాభట్ ప్రధాన పాత్రలో హౌస్ వైఫ్ అనే ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. వివాహమైన ఓ జంట చుట్టూ తిరిగే కథ ఇది. ఈ రిలేషన్ షిప్ డ్రామాలో మరో కీలక పాత్రకు నేచురల్ పెర్ఫార్మర్ రాజ్ కుమార్ రావ్ ని తీసుకుంటున్నారు. ఆయనకు భార్య పాత్రలోనే అలియాభట్ కనిపించనుంది. అయితే ఈ భార్యాభర్తల్ని అభిషేక్ పాఠక్ చాలా బోల్డ్ గా చూపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. నాలుగు గోడల మధ్య ఉండే భార్యభర్తల రహస్య బంధాన్ని ఎంతో బోల్డ్ గా చూపించబోతున్నాడట. భర్త పాత్రను రాజ్ కుమార్ రావ్ పోషించిన భార్య పాత్రలో? అలియాభట్ ఆద్యంతం హైలైట్ అవుతుందని అంటున్నారు. ఈ జానర్ వెండి తెరకు కొత్తేం కాదు. కాకపోతే? ఆ బంధాన్ని పరిమితం మేర మాత్రమే చూపించారు. కానీ అభిషేక్ పాఠక్ అంతకు మించి ఏదో చెప్పబోతున్నడని తెలుస్తోంది.



# సీఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కే వైసీపీ సభ

- అది రాయలసీమ ఎత్తిపోతల కాదు, నెల్లూరు ఎత్తిపోతల పథకం
- రాయలసీమ పేరుతో వైసీపీ ప్రజా ధనం దోసుకునేందుకే నెల్లూరు ఎత్తిపోతల
- వైసీపీ లూట్ మార్ రాజకీయం చేస్తోంది
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి





**నందికొట్కూర్,దీక్ష ప్రభ:** రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళ్లు తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని, రాయలసీమను వైసీపీ నయ వంచన చేసిందని, రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.

గురువారం నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు.జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ.60 కోట్లకు మరమ్మాతులకు ఖర్చు చేయాల్సి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ పాలన నిర్లక్ష్యంకు సాక్ష్యంగా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసీపీ సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని,అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదనీ,

క్యాసెక్కులు అంటే తెలియని వాళ్లు వైసిపిలో ఉన్నారనీ, సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలధీశారు. రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, వైసీపీలో క్యాసెక్కు,టీఎంసిలకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు.

రాయలసీమ పేరుతో జగన్ దోసుకున్న నిధులు జగన్ నుంచి రికవరీ చేసి పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు.దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణ తెలుగుగంగ, ఎస్.ఆర్. బిసి, జిఎన్.ఎస్.ఎస్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టులు చేపట్టారని బైరెడ్డి గుర్తు చేశారు. మన రాయలసీమ బిడ్డ, పులివెందుల బిడ్డ న్యాయం చేస్తారు అనుకుంటే జగన్ పాలనలోనే రాయలసీమ ఎక్కువ మోసపోయిందని, నయవంచనకు గురైందని,రాయలసీమ పేరుతో వైసీపీ దోపిడీకి పాల్పడిందని బైరెడ్డి తీవ్ర ఆరోపణ చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరచిపోయారని, కడప జిల్లాలోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్లు ఒక్క ఎకరాకు పారుదల లేకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు,జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు ఇస్తుందని జగన్ ఇది రైతులను మోసం చేయడం కాదా అని బైరెడ్డి నిలధీశారు. రాయలసీమ ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చి వారిని విస్మరించడం వల్లే రాయలసీమలో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని బైరెడ్డి అన్నారు.ఇప్పటికైన వైసీపీ నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి.సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు రోళ్లపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామి రెడ్డి,జలకనూరు స్వామిరెడ్డి,కోట మురళి,కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులే వివిపిలు



- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- బీరంగూడ గుట్ట పైన 24 గంటల్లోగా అక్రమణలు తొలగించండి
- మూడు రోజులపాటు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్
- భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు
- 3 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం
- ఉత్సవాలు ప్రారంభమయ్యేంలోపు మరోసారి సమీక్ష
- మహాశివరాత్రి పర్వదినం జాతర పై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్

**అమీన్ పూర్,దీక్ష ప్రభ:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న మహా జాతర సందర్భంగా సామాన్య భక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, ప్రణాళికా ప్రకారం నిర్దేశించిన పనులను పూర్తి చేసి విజయవంతం చేయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న జాతర సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫిబ్రవరి 14 నుండి 18వ తేదీ వరకు శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. శివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐదు రోజులపాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఈవో శశిధర్మం ఆదేశించారు. నిరంతర నిఘా కోసం 50 కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు రద్దీ నివారణకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. దేవాలయం ఆవరణలో గల కబ్జాలను 24 గంటల్లోగా తొలగించాలని ఎమ్మార్వో వెంకటేష్ ను ఆదేశించారు. ఇదే అంశంపై గతంలోనూ తెలపడం జరిగిందని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దర్శనాల అంశంలో వీఐపీల పేరుతో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ఏర్పాట్లపైన ఈనెల 12వ తేదీన మరో మారు సమీక్ష సమావేశం నిర్వహించనున్నామని, అప్పటి లోపు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్,అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి,మాజీ ఎంపీపీ దేవానంద్,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్,తహసీల్దార్ వెంకటేష్,అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్,సీఐ నరేష్,ఆలయ ఈవో శశిధర్,ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



Printed,Published,Edited, & owned by **Rathod Vinod Kumar** Published from **SNEHITHA PUBLICATIONS** Falcon Printing press, # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code :502220, Printed At Falcon Printing Press # 1-2-201,Shop No.2,Khan Street Zaheerabad Town,Sangareddy District,Telangana State pin code: 502220, Editor: **Rathod Vinod Kumar**. RNI NO. TELTEL/2023/87655,Cell : 9550021491,7893532721, Gmail: deekshaprabhatelugudaily@gmail.com